దిన పత్రిక తొలి సమయం
ఆదివారం , 12 - 4 -2026

# మున్సిపాలిటీ కేంద్రం 12 వార్డు నడి రోడ్డుపై అక్రమ గుంచి కొనసాగుతున్న బెల్ట్ షాప్

**- సాయంత్రం అయితే ఆ గుంచి మద్యం ప్రియులకు అడ్డాగా మారడం వలన, భయభ్రాంతులకు గురి అవుతున్న మహిళలు, అమ్మాయిలు పట్టించుకోని వార్డ్ కౌన్సిలర్, మున్సిపాలిటీ అధికారులు**





**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ ఏప్రిల్ 11:**
మానుకోట మున్సిపాలిటీ లో అక్రమ నిర్మాణాలకు హద్దు పద్దు లేదా? ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లను , అక్రమ వ్యాపారాలను, అక్రమ నిర్మాణాలను, నిలువరించడంలో గెలిచిన వార్డు కౌన్సిలర్లు ఓటు బ్యాంకు కోణంలో ఇంఫ్లుయెన్సీ చేస్తున్నారా? సాయంత్రం వేళల్లో బెల్ట్ షాపులు వద్ద మద్యం ప్రియుల సిటింగ్ కు అడ్డాగా మారడం వలన అటు వైపు నుంచి నడుస్తున్న మహిళలు , సగటు ఉద్యోగస్తులు కుటుంబాలు, కాలనీవాసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారా ? ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారా? అధికారులు ఇంకోపక్క వార్డ్ కౌన్సిలర్లు రోడ్డుపై మున్సిపాలిటీ కేంద్రంలో హద్దు పద్దు లేకుండా, మునిసిపాలిటీ నిబంధన తుంగలో తొక్కి విచ్చలవిడిగా ఏర్పడుతున్న గుంచిల పట్ల ఉదాసీనత వహిస్తున్నారా? అంటే నిజమే అనే సమాధానాలు వస్తున్నాయితొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ ఏప్రిల్ 11: 12వ వార్డు పూస పెల్లి రోడ్డు పి ఎస్ ఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న కాలనీ రోడ్డు సుమారు 40 ఫీట్లు ఉంటుందని తెలుస్తుంది.. రోడ్డుపైనే అడ్డంగా భారీ అక్రమ గుంచి నిర్మాణం చేశారు. అందులో పైకి కనపడేది కిరాణం కొట్టు కానీ వెనుక గ్రీన్ కర్టెన్ వేసి బెల్ట్ షాపు నడిపిస్తున్నారు, పి ఎస్ ఆర్ గార్డెన్ లో విందులు వినోదాలు జరుగుతాయి, కనుక, బెల్ట్ షాపు వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగడానికి అనుకూలంగా ఉండడం గమనార్హం,అక్కడ సాయంకాలం అయితే, బెల్ట్ షాప్ కు అడ్డాగా మరిందని, అటునుంచి ప్రయాణించే కాలనీవాసులు, సగటు ఉద్యోగస్తులు, మహిళలు, అమ్మాయిలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆరోపణలు పడుతున్నాయి.. కాలనీవాసులు మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్లుగా పోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది, కళ్ళముందే కనపడుతున్న అక్రమ గుంచి, అక్రమ బెల్ట్ షాపు పై సంబంధిత వార్డు కౌన్సిలర్ ఉదాసీనత కు కారణం ,ఓటు బ్యాంకు ఇంఫ్లుఎన్సీ గా పలువురు అభిప్రాయపడుతున్నారు.. కాని అధికారులు మున్సిపాలిటీ నిబంధనలను నిర్లక్ష్యం చేయొద్దు, పైరవీలకు అవకాశం ఇవ్వద్దు, ఇంఫ్లుఎన్సీ కాకూడదు, అధికారులు బాధ్యతను మరిచిపోవడం పై పలు అనుమానాలకు తావిస్తోంది.. కనుక వెంటనే, మున్సిపాలిటీ కేంద్రంలో నడిబొడ్డున రోడ్డుకు అడ్డంగా, నిర్మాణం చేసిన అక్రమ గుంచిని తొలగించి ఆ కాలనీవాసులకు ప్రశాంత వాతా వరణం ఏర్పాటు చేయాలని, ధైర్యంగా ఆ దారి నుండి మహిళలు అమ్మాయిలు కాలనీ వాసులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలి అని,12వ వార్డులోని మహిళలు, అమ్మాయిలు కుటుంబాలు కోరుకుంటున్నారు...

# ఇల్లందు ఎమ్మార్వోను కలిసిన యాదవ సంఘం ప్రతినిధులు



**తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్, 11**
ఇల్లందు నూతన ఎమ్మార్వో ని ఇల్లందు యాదవ సంఘం ప్రతినిధులు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే ని, గత ఎమ్మార్వో ని, అలాగే జిల్లా కలెక్టర్ ని ఇప్పటికే పలుమార్లు కలిసిన విషయాన్ని వివరంగా తెలియజేశారు.సంఘం అవసరాలను, కమ్యూనిటీ హాల్ ప్రాధాన్యతను ఎమ్మార్వో కి వివరించగా, సంబంధిత అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మార్వో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బయ్య వరప్రసాద్ యాదవ్, పలపురం మేకల మల్లేష్ యాదవ్ , కరెంటు శ్రీను యాదవ్ , మార్కెట్ పెరుగు కోటేశ్వరరావు యాదవ్ , ఉడుత ఐలయ్య యాదవ్,వంగపండ్ల నాగరాజు యాదవ్ .యాదవ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఇల్లందులో పోలీసుల ముమ్మర తనిఖీలు

**తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్,11.**



ఇల్లందు పట్టణంలో పోలీసులు శనివారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ పిలుపుతో పాల్వంచ కెటిపిఎస్ వద్ద జరుగుతున్న సమ్మెకు వెళ్తున్న కార్మికులను కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద [illegible] అడ్డుకున్నారు.డీఎస్పీ వెంకన్న బాబు, సిఐ సురేష్ ఆధ్వర్యంలో పలువురిని అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా బలగాలను మోహరించారు.

# పూలే పునాదితోనే దేశంలో మహిళా విద్య పటిష్టం: రమేష్



**తొలి సమయం, వనపర్తి. ఏప్రిల్, 11**
దేశంలో 1848లో బాలికా విద్యకు పునాదితోనే నేడు మహిళా విద్య ప్రతిష్టమైందని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. వనపర్తి లో సిపిఐ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కె.వి.ఎల్ అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాలు, మహిళల అభివృద్ధి ముడివడి ఉందని భావించిన ఆయన భార్య సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది బాలిక పాఠశాలలను స్థాపించి చదువు నేర్పారన్నారు. నేడు దేశంలో మహిళా విద్య బలపడడానికి మహాత్మ జ్యోతిరావు, సావిత్రిబాయి పూలేల కృషి ఉందన్నారు. సత్యశోధక సమాజ్ స్థాపించి చేసిన కృషి అపూర్వమన్నారు. అణగారిన వర్గాలకు విద్యను దగ్గర చేయటం. బాలిక విద్యను మరింత విస్తృతం చేయడం మే ఆయనకు మనము అర్పించిన నిజమైన నివాళి కాగలదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, సీ.ఎన్ షెట్టి, జనజ్వాల, భరత్, శివ, జయమ్మ, శేఖర్, వంశీ, శిరీష, జ్యోతి, వెంకటమ్మ, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# అడబిడ్డల భద్రతకు 'మూడో కన్ను' గోవిందాపురంలో సీసీ కెమెరాల ఏర్పాటు



**తొలి సమయం కొత్తగూడ 11 ఏప్రిల్ 2026**
గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో యువ మహిళా సర్పంచ్ ఇర్ప రనిత వినూత్న చర్యలు చేపట్టారు. "గ్రామాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సర్పంచ్‌దే" అన్న భావనతో ముందడుగు వేసిన ఆమె, సాంకేతికతను వినియోగిస్తూ గ్రామంలోని కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమానికి స్థానిక పోలీస్ అధికారుల సహకారం లభించింది. ముఖ్యంగా రాజ్ కుమార్ మార్గదర్శకత్వంలో కెమెరాల అమరిక చేపట్టడం వల్ల పర్యవేక్షణ మరింత సమర్థంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ ప్రవేశ మార్గాలు, ప్రధాన వీధులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ కెమెరాలు అమర్చడం ద్వారా అనుమానాస్పద కదలికలపై నిఘా పెరిగింది.ఒక యువ నాయకురాలిగా ఇర్ప రనిత చూపిస్తున్న చొరవ గ్రామస్తుల్లో విశ్వాసాన్ని నింపుతోంది. ముఖ్యంగా ఆడబిడ్డల భద్రత దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం గ్రామ ప్రజల ప్రశంసలు పొందుతోంది. రాత్రి వేళల్లో కూడా పర్యవేక్షణ కొనసాగుతుండడంతో భద్రతా వాతావరణం మెరుగుపడిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాభివృద్ధిలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ఎంత అవసరమో గోవిందాపురం ఉదాహరణగా నిలుస్తోంది. సర్పంచ్ ఇర్ప రనిత తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని గ్రామ పెద్దలు ఆకాంక్షిస్తున్నారు.

# కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే

**- పూలే 199వ జయంతి కార్యక్రమంలో**

**పాల్గొన్న మల్లి బాబు యాదవ్**



**తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్, 11**
చిన్నతనం నుంచి సామాజిక అసమానతలను చూసి చెల్లించిపోయి కుల వ్యవస్థను వ్యతిరేకించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్ అభివర్ణించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి అగ్రకులాలు ఆదిపత్యం తో అహంకా రంతో అణగారిన వర్గాలను చులకనగా చేసి, చదువుకుంటే ఎక్కడ విజ్ఞానాన్ని పెంచుకుంటారేమోనని భయం చేత కనీసం పాఠశాలకు కూడా రానీయని దుస్థితి ఏర్పడిందని, బానిసలుగా వెట్టి చాకిరీలుగా మాత్రమే ఉండాలని, అంటరాని వారిగా పరిగణించేవారని, వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని స్త్రీ విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం, హక్కుల కోసం పోరాడి న యోధుడు పూలే అనే పేర్కొన్నారు. స్త్రీలకు విద్య ఉంటే ఆ కుటుంబంలో వెలుగు వస్తుందని భావించి తన సతీమణి సావిత్రిబాయి పూలే తో ఒక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అణగారిన వర్గాల కోసం సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి, గులాం గిరి రైతు గోడు అనే రచనల ద్వారా కులతత్వ నిర్మూలన వ్యవస్థకు కృషి చేశార న్నారు. ఈ రోజులలో వ్యవస్థ కొంత మారినప్పటికీ ఇంకా కుల వివక్ష తగ్గలేదని, పూలే స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకం కావలసిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు నాయక్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు శీలం పుల్లయ్య, మైనార్టీ నాయకులు షేక్ అక్బర్,మేకల లక్ష్మీనారాయణ, బాదావత్ నాగరాజు పాల్గొన్నారు.

# కొమరారంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సన్నాహాలు



**తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్, 11**
కొమరారం గ్రామంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు అఖిలపక్షంగా కలిసికట్టుగా ముందుకు వచ్చాయి. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌ను ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించి కార్యక్రమానికి హాజరుకావడానికి సుముఖత వ్యక్తం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కొమరారం పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అజ్మీర బిచ్చ, ఉప సర్పంచ్ బుర్రి ప్రవీణ్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పోలేపల్లి నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇల్లందు మండల సహాయ కార్యదర్శి వాంకుడోత్ మోతిలాల్, బిఆర్ఎస్ నాయకులు గుర్రం పవన్, పి.డి.యస్.యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి.డి.యస్.యూ జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ గ్రామంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**తొలి సమయం శ్రీరంగాపూర్ ఏప్రిల్ 11**
శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆధునిక భారతదేశ రాజకీయ సామాజిక విప్లవకారుడు సంఘసంస్కర్త. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా పూలమాల వేయడం జరిగింది. బడుగు, బలహీన వర్గాలు మహిళల అభ్యున్నతికై వారికి అండగా నిలిచి.. అందరికీ చదువు ఎంతో అవసరమని ఎన్నో పాఠశాలలను నెలకొల్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఈ కార్యక్రమంలో పరశురాముడు స్వామి అశోక్ మాజీ ఎంపిటిసి దామోదర్ గౌడ్ గ్రామ ఉపసర్పంచ్ సామిల్ నరసింహ రాజేష్ కుమ్మరి పరుశురాం శంకర్ నాయుడు రాముడు రాజు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంకర రోడ్డుపై బైక్ స్కిడ్ వ్యక్తికి తీవ్ర గాయాలు



**తొలి సమయం కొత్తగూడ 11 ఏప్రిల్ 2026**
కొత్తగూడ మండలం పరిధిలోని పోగుల్లపల్లి గ్రామంకు చెందిన మాలోతు శ్రీను రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన ఎంచుగూడలో పనులు ముగించుకొని స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా, కంకర రోడ్డుపై వాహనం అదుపుతప్పి పడిపోయింది.ఈ ప్రమాదంలో శ్రీనుకు తల, ముక్కు భాగాల్లో తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావం జరిగింది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది అతన్ని తక్షణమే కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ()కు తరలించారు.అక్కడ ప్రథమ చికిత్స అందించినప్పటికీ, ఆ సమయంలో విధుల్లో ఉండాల్సిన వైద్యుడు గైర్హాజరు కావడంతో పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని శ్రీనును మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ఏరియా ఆసుపత్రికు తరలించారు.వైద్యుడు అందుబాటులో లేకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో వైద్య సిబ్బంది విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కన్నీటి మధ్య కుటుంబానికి అండగా స్నేహితులు రూ.76 వేల ఆర్థిక సహాయం



**తొలి సమయం కొత్తగూడ 11 ఏప్రిల్ 2026**
చిన్ననాటి నుంచి కలిసి ఆడిపాడి, చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని మిత్రబృందం జీర్ణించుకోలేకపోయింది. అతని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించిన స్నేహితులు అందరూ కలిసి శనివారం రూ.76 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు.గూడూరు మండలం గోవిందపురం గ్రామానికి చెందిన మల్లికార్జున్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతనికి భార్య, కూతురు, వృద్ధాప్యంతో బాధపడుతున్న తల్లిదండ్రులు ఉన్నారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 20012002 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన మిత్రులు సమావేశమై, మల్లికార్జున్‌తో గడిపిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం అతని కుటుంబానికి రూ.76 వేల చెక్కును అందజేసి, వారికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గుర్రపు యాకాంబ్రం, పెసరి శివ, మేరెడ్డి సురేందర్, కోలా శ్రీనివాస్, కామగాని నవీన్, గడిలా రాజు, బిజ్జా కరుణాకర్, యాకూబ్ పాషా, బీరయ్య, పుట్ట వెంకటేశ్వర్లు, రాజేందర్, మోహన్, రామ్ సింగ్, సమ్మయ్య, కొత్త రమేష్, సుధాకర్, లక్‌పతి, సక్రం, వెంకన్న, శంకర్, పొన్నాల స్వామి, గడ్డం హరికృష్ణ, బిచ్చ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



**తొలి సమయం,గార్ల; ఏప్రిల్, 11**
గార్ల మండలం మర్రిగూడెం పంచాయతీలోని తిర్లాపురం గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా గ్రామస్తులు ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించారు. వేద పండితులు రామశాస్త్ర ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య పూర్ణాహుతి, హోమబలి హరణ, కార్యక్రమాలతో పాటుగా గ్రామ దేవతా మూర్తులకు ఉత్సవ విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు. నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ మండల రాము గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ జర్పుల లచ్చురాం నాయక్ జర్పుల పృద్ధి నాయక్ గుడిపౌండర్ రాజేందర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఎనుముల గంగ లు హజరై ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు మహిళలు యువకులు తదితరులు ఉన్నారు.